# కుక్క తోక

గౌరమ్మకి యేమీ తోచటం లేదు. గుబులుగా వున్నది. చేతులు వలుపుకున్నది. రాత్రిళ్ళు నిద్రపట్టటం లేదు. కొడుకు జీతం యే మూలకీ చాలటం లేదు. మరో నాలుగురాళ్ళు సంపాయిద్దామనే చొరవే లేదు. ఆ జీతమే సరిపెడ్తానంటాడు. ఇంటి అద్దె, కరంటు, పాలూ, కిరాణా, చాకలీ మూడొంతులు మింగేస్తారు. బియ్యం, దయ్యం, నెయ్యి పరేసరి కేజీ నూరు దాటింది నేయి. పచ్చడి మెతుకులు తిందామంటే నెయ్యి వేసుకోవాలి. కూరా పప్పు చేస్తే నెయ్యి నాడకం తక్కువ గదా అనుకుంటే ఆ నేయి ధర యీ పప్పు కూరా లాగేస్తాయి. సంచీ లాభం చిల్లికూడ దీసిందని డబ్బు యెటామొటీగా సరిపోతుంది. కోడలు యేదో తెచ్చానంటుంది గానీ మల్లెపూలూ, సినిమాల్నూ పౌడరూ లేనిదీ రోజు గడవదు. అలిగి పడుకుంటుంది. యేదో జబ్బు నటిస్తుంది డాక్టరుకు ఫీజు యివ్వాలి. లంఖణాల్లో మను గుడుపులని యీ ఖర్చులతో యిరవయ్యో తారీకుకే నట్టిల్లు తయారౌతుంది. ఇహ చేబదుళ్ళు చేసీచేసీ లోకువవుతున్నా. ఇలా మధనపడుతూ నిద్రలోకి జారింది గౌరమ్మ. నిద్రలో వెంకన్న కనపడి గుర్తు చేశాడు.

మధనపడతావేం గౌరమ్మా! నా దయవల్లేగా నీకు కూతుళ్ళు కలిగి, నీకు బండి లాగేందుకు సాయపడ్డారు. మొదటి కూతురున్న వూళ్ళో వున్నావు. లేవటం లేదనీ, నలత అనీ, పురుడు పోయటానికి వచ్చాననీ, నా కూతుర్ని నేనే చూడాలి. వియ్యపురాలెందుకు చేస్తుంది. తన కూతుర్నాదుకోటానికెళ్ళింది. అలా చాటుతూ కొడుకుని చదివించావు గుర్తుందీ? అని నవ్వాడు దొంగ నవ్వు. రెండో కూతురు వుద్యోగం చేస్తు, యిల్లు దిద్దుకో

లేక పోతున్నారనీ, పిల్లల్ని పనివాళ్ళ మీద వదిలేసి వెళ్తే వాళ్ళు కొడ్తున్నారని సరిగా తిండి పెట్టక, పాలు పట్టక వాళ్ళే వాళ్ళ పిల్లల్ని చూసుకుంటూ స్వాహా చేస్తున్నారనీ వెళ్ళే ధానివి. కొడుకు రిస్టువాచీ, సైకిలూ, రెడీమెడీలూ కొనగలిగావు. గుర్తులేదూ! వెంకన్న వూగుతూ నవ్వుతున్నాడు చిలిపి వెంకన్న. గౌరమ్మకి మెళుకువ వచ్చింది. లేచి చూస్తే తెల్లవార వస్తున్నాది.

కడగొట్టు కూతురుకి తొమ్మిదో నెల. వెంకన్న దయ గల వాడు. గౌరమ్మ కొడుక్కి ప్రైవేట్ కంపెనీలో వుద్యోగం వచ్చింది. కూతురున్న వూరే. సంతోషం సగం బలమని గౌరమ్మకి బలం వచ్చింది. మొహం వెలిగింది.

నువ్వు ముందు వెళ్ళు సరిగా! పనిలో చేరు. చెల్లెలింటికే వెళ్ళాలి. చూడటానికి వచ్చాను. అమ్మ వస్తుంది సాయం అని చెప్పాలి. నేను సామాను సద్ది తెస్తాను. అని అప్పు తెచ్చి రైలు చార్జీలు మాత్రమిచ్చి పంపింది.

కూతురున్నది పెద్ద యిల్లే. అల్లుడు, హెచ్ ఆర్ డి ఆఫీసరు. కాని ఆచారం లేదు. కులభేదం లేదు అల్లునికి. తల్లి వస్తున్నాదని తెలిసి కమల వేరే యిల్లు చూసి అద్దె కట్టేసి అన్నను అందులో వుండమన్నాది. భోజనానికి వస్తూ వుంటాడు. గౌరమ్మ వచ్చింది. ప్రేమ వెల్లడించింది.

మరీ చిన్న భాగం చూశావే. కొళాయి లేదు. నీళ్ళు తోడాలి. కాస్త పెద్దభాగం చూడకపోయినా? అన్నది. వంట

ఛేసి యిల్లంతా తిరిగి చూసింది. పనివాళ్ళమీద గమికీలు చేసింది. పెద్ద యిల్లే తీసుకున్నాడల్లుడు. నీకూ యిద్దరు బిడ్డలకీ యింత యిల్లెందుకూ? తోడుగా నీ దగ్గరే వుండే వాళ్ళంగా. మళ్ళా వేరే అద్దె యిల్లెందుకూ. పనివాళ్ళకి చేతి వాటం బాగా వున్నదే. మేము కనిబెట్టి చూస్తు వుండేవాళ్ళంగా. తొందరపడి వేరే యిల్లు చూశావు. అని నోటిమీద చెయ్యి వేసుకున్నది.

తొందరపడలేదమ్మా. వదిన వేరింటి కాపరం బాగుంటుంది అనేది. వాళ్ళవాళ్ళూ వస్తూపోతూ వుంటారు. నీ అల్లుని వేపు వాళ్ళూ వస్తారు. ఇబ్బందీ యిరుకూ అవుతుంది. అంతమందికి నేను మర్యాదలు చెల్లించలేను. అన్నది. యేదో అల్లుతూ వుంటుంది. లేదా ఎంబ్రాయిడరీ వర్క్ చేస్తుంది. అదీ కాకపోతే గుడ్డలు మెషీన్‌మీద కుడుతుంది. సాయిలా పాయిలాగా మాట్లాడదు. గౌరమ్మ విసుక్కున్నది.

డెలివరీకి గౌరమ్మ వచ్చింది. ఇంట్లోనే డెలివరీ. కొడుకు కోడలూ, నాలుగో కూతురూ అల్లుడూ, మొదటి కొడుకూ వాడి కూతురూ అంతా వచ్చి కబుర్లు చెపుతూ యిల్లంతా కెలుకుతూ కాఫీ ఫలహారాలూ, భోజనం కానిస్తు వచ్చారు.

పదకొండోనాడు కమల స్నానం చేసింది. నామకరణం, పుణ్యావచనం వంటివి చేయనన్నాడల్లుడు. టైమ్ లేదని వెళ్ళిపోతాడు. గౌరమ్మే తన చేతనైనట్టు చేసి, "బట్టలు పెట్టాలి కమలా. తెప్పించాను. డబ్బు యిచ్చేయి." అన్నది. కమల మారు చెప్పలేదు.

మాకూ హక్కు వున్నాదని అల్లునివేపు వారు వచ్చారు. గౌరమ్మ వీరందరికీ నేను వండి వార్చలేను కమలా. నాకు ఓపిక లేదు అని నిర్గమించింది. ఆమెతో పాటే ఆమెకు చెందిన వారూనూ.

అల్లుడు ఒక అయ్యంగార్ అబ్బాయికి జాబ్ యిప్పిస్తే, ఆ అబ్బాయి తల్లి వచ్చి కమల నెత్తికెక్కిన పని దింపి సుకరం చేసింది. అల్లుడు దుప్పట్లు మంచాలు మద్రాస్ నించి తెప్పించాడు. ఫోల్డింగ్ మంచాలు. చుట్టాలు నెలవుండి వెళ్ళారు. అనేక వన్నుంటాయి మరి.

గౌరమ్మ చూరువంక చూస్తు చేతులు వెనక్కు పెట్టుకు వచ్చింది. మనుమడిని ముద్దులాడింది.

దుప్పట్లు చాలా బాగున్నాయే. మరో నాలుగు తెప్పించమని అల్లుడికి చెప్పు. పోనీ యివి నే తీసుకుంటా. నువ్వు మళ్ళా తెప్పించుకో. దుప్పట్లు చిరిగిపోయిసై. చలికాలం వచ్చేసింది గదూ యిబ్బందిగా వున్నది.

మనమడికి మూడోనెలలో ముద్దకుడమలివ్వాలని పేరంటం చేయించింది. గుప్పెళ్ళు విప్పుతున్నాడుట.

అమ్మాయ్ కమలా. బియ్యం సన్నబియ్యం మంచివి తెప్పిస్తున్నారే. పనిమనిషికి చాలా వేస్తున్నావు. వెయ్యబోకు. వదిన తింటుందీ, గిన్నెలో దాచివుంచు. పొద్దున్నే వదిన వస్తుందీ తీసికెళ్తుంది. ఇద్దరు మనుషులన్నం వేస్తున్నావే? అని విడ్డూరం అభినయించింది. వారం తిరగలేదు. వదినకు తమ్ముడు పుట్టాడుట. చూచి రావాలని యేడుస్తున్నది. నెలా

ఖరు. అన్నయ్య సద్దలేకపోయినాడు నువ్వియ్యి. ఫస్టు రాగానే యిచ్చేస్తాడు అన్న. కమల రైలు చార్జీలందించేదాకా యేదో పనిచేసి పెడుతున్నట్టు యింట్లో తిరుగుతునే వున్నది గౌరమ్మ. అల్లుని యెదట వినయంగా వుండి, అతనికీ స్నేహితులకీ భోజనం పెట్టింది. డబ్బు అందుతుండగానే, తలుపేసుకో అంటూ వెళ్ళిపోయింది.

ఫస్టు వచ్చి వెళ్ళింది. కమల వాకిట్లో నిలబడి కూర కొంటున్నది. టీ కొట్టు నడుపుతున్న నాయుడు నవ్వుతూ వచ్చి దణ్ణం పెట్టి వుత్తరమిచ్చాడు.

మిమ్మల్ని అడిగి తీసుకోమన్నారు. అర్జంటుగా వైరొస్తే రైలందుకుని వెళ్ళారు. డబ్బు నన్నడిగి తీసికెళ్ళారు. వూర్నించి వచ్చాక చెల్లిస్తానన్నారు. నాకు కొట్టుమీదేమంత రావటం లేదమ్మా. ఇబ్బందిగా వున్నది. నా భార్య జబ్బు పడింది. మందులు కొనాలి. ఇస్తే పోతాను. అని నిలబడి పోయాడు.

కమల కూరలువాడికి డబ్బు యిచ్చి కూరలతో లోపలికెళ్ళింది. ఓ పావుగంటకి నాయుడు డబ్బు అందుకుని వెళ్ళిపోయాడు.

గౌరమ్మ వెంటబడి ఆమె అక్క కొడుకూ, కోడలూ, మనుమడు వచ్చారు. తిరుపతినించి వస్తూ రైల్లో తారసపడ్డారుట. మనమడు ప్రభాకరుడు కమల యింట్లో తిరుగుతూ పిల్లలు తినేవి చూడు. మమ్మీ! నాకు బన్నూ రొట్టె కావాలి. చాలా బాగున్నాయి మెత్తగా. అని రాగాలు పెట్టాడు.

అమ్మాయ్! కమలా! ఆ రొట్టెలవాడితో చెప్పు. రోజూ బన్నూ నాన్ రొట్టె ఆ యింట్లో యిచ్చి రా అని చెప్పాలి. వీడున్నన్నాళ్ళూ రాగాలు తప్పవు. అన్నది.

గౌరమ్మ చెల్లెలు అయిదో కూతురు కామేశ్వరి వచ్చింది. గౌరమ్మా కామేశ్వరీ కమలను చూడవచ్చారు.

దానికా కడుపుతో వున్నానా అని తేల్చుకోవాలని వుందిట. డాక్టరమ్మని పిలిపిస్తావా? నువే తీసికెళ్ళి పరీక్ష చేయిస్తావా? అన్నట్టు సెలాఖరు. కూరా నారా లేదు. కొంచెం పూరగాయ తీసికెళ్తా, అంటూనే స్టోర్‌రూమ్‌లోకి వెళ్ళింది గౌరమ్మ. ఆవకాయా, మాగాయా, నిమ్మకాయా, ఉసిరిక ఆవకాయా, టొమేటో ఆవకాయా, రుచి చూస్తూ గిన్నెలో సద్ది బుట్టలో వుంచింది. వెళ్ళిపోతూ అన్నది.

గిన్నెలు రేపు కడిగి పంపుతాలే. అప్పడాల ప్యాకెట్ యెంత? నాలుగు ప్యాకెట్లు పంపించు. అన్నంలోకేం లేవు. అని నవ్వుతూ వీపుమీద రాచి వెళ్ళింది. కామేశ్వరి బుట్ట పట్టుకు నడిచింది.

అల్లుడు కొత్తరకం ఫర్నిచరు తెప్పించాడు బెంగుళూరు నించి. బాగున్నాయా. పాతవి అమ్మేద్దాం. చిరిగి మాసిపోయినై. హోటల్‌వాడు కొంటానన్నాడు. ఇవి మీ వాళ్ళకియ్యకు. అన్ని గికురించాడు.

మీరే కాపలా పుండండి. లేదా తీసికెళ్ళానికి వీల్లేదు అని చెప్పింది. నేను నోరెత్తగానే, 'నీ అత్తవారు అన్నీ కొనిపించు

కుని వెళ్లటం లేదూ నువ్వు నీ వాళ్ళకన్నీ యిచ్చుకోవాలి అంటుంది. అని నవ్వింది.

వుద్యోగాలిప్పించాగా. సర్టిఫికెట్లు యిప్పించాను. ఇంటికి అద్దె కడుతుంటివి. 'కుక్కతోక తెచ్చి గొట్టంబు దూర్చినా తిన్న నగునూ దాన నున్నవరకె' అన్నాడు కవి. ప్రపంచాన్ని చూసే అన్నాడు. నవ్వుతూ వీపు చరిచాడు. ఇదివరకు ముగ్గురు కూతుళ్ళమీద స్వారీ చేసిందిగా మీ అమ్మ. నువ్వు దింపేయలేవూ?

మీరు దింపేయలేరూ? కమలా నవ్వింది.

మరొక గ్రీష్మం వెళ్ళింది. కమల స్టెయిన్‌లెస్ స్టీల్ గిన్నెలూ పళ్ళేలూ సబ్బుతో తోమి కడిగి తుడుస్తున్నది. షెల్ఫు దగ్గరగా నిలబడి వున్నది.

గౌరమ్మ వచ్చి వంటింట్లోదూరి హడావుడి చేసింది. గిన్నెలు కెలికి శనగపిండి కనబడగానే కారప్పూస వండింది. పిల్లలు తిన్నారు.

ఈ గిన్నెల్లో వుంచనా కమలా! అంటూనే డబ్బాలల్లో వున్న గిన్నెల్లో సర్దింది. ఈ పళ్ళేలు నాలుగూ నే తీసి కెల్తున్నా. అల్లుడు మళ్ళా కొని తెస్తాడులే. బాండీ, బకెటూ కూడా వస్తున్నాయిూ. నే చూడలేదే, రెండు బకెట్లు ఒక బాండీ తెమ్మని అల్లుడికి చెప్పు అన్నట్టు అసలు సంగతి మరిచిపోయినా, అన్నయ్య యిూ వూళ్ళో స్థలం చౌకగా వస్తే కొన్నాడు. ఇల్లు కట్టుకుందామంటే డబ్బు లేదు. కో ఆపరేటివ్

వాళ్ళు లోన్ యిస్తారుట. అల్లుడిగారి ద్వారానే అది త్వరగా శాంక్షనవుతుందిట. నువ్వు గట్టిగా చెప్పాలి. మా వాళ్ళిక్కడే వుంటే నాకు తోడుగా వుంటారు. యాటా కానుపేనై పాయె నాకు అని వత్తిడి తేవాలి. నీకు మొహమాటం. నోట్లో నాలికే లేదు. సరస్వతీ ఆకు తెచ్చాను. అది నవులు, బాగా మాట్లాడటం వస్తుంది. పాత చీరలేంచేస్తున్నా, పనిమనిషికిచ్చేస్తావా? యివ్వవోకు, వదినకు పురిటి రోజులు. పాతచీరలు కావాలి. నీకు తెల్ల వాయిల్ చీరలు కొన్నాడే అల్లుడు. యేవీ? నాకు పనికి వస్తాయి. బనియన్లు పాతవైనా యున నౌకర్లకియ్యకు. అన్నయ్య వాడుకుంటాడు. ఈ బిందె సొట్టపడింది. పారే స్తావా? నే వాడుకుంటా. అలా అంటూనే బిందె తీసుకుని వెళ్తున్నా తల్లివంకే చూస్తూ కుర్చీలోనే వుండిపోయింది కమల.

— ౦ —